సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 367 | పేజీలు : 08, వెల రూ. 2 రూ/ | సోమవారం 23-03-2026

## హైదరాబాద్ నిర్మాణంలో
# మా పాత్ర కీలకం

**హైదరాబాద్‌కు అనేక విద్యాసంస్థలు తీసుకువచ్చా**

**బిల్ గేట్స్ నుంచి బిల్ క్లింటన్ వరకు..**

**గ్రీన్ ఎనర్జీలో అగ్రగామిగా ఏపీ**

- ★పేదలకు అండగా సేవలు.. ధర్మప్రచారానికి పెద్దపీట
- ★శ్రీవారి సేవకుల సేవలను వినియోగించుకోవాలి
- ★హైదరాబాద్‌కు అనేక విద్యాసంస్థలు, నల్సార్, ట్రిపుల్ ఐటీ తీసుకువచ్చానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.
- ★గతంలో కేవలం మంజీరా నుంచే తాగునీరు వచ్చేదని పేర్కొన్నారు.
- ★కేవలం 9 నెలల్లోనే కృష్ణా నది నుంచి తాగునీరు తీసుకొచ్చామని తెలిపారు.
- ★అప్పట్లో ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో హైదరాబాద్ పేరు ఉండేదని వివరించారు.
- ★హైదరాబాద్‌కు బిల్ క్లింటన్‌ను తీసుకొచ్చానని పేర్కొన్నారు.
- ★హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఐఎస్‌బీలో సౌత్ ఏసియా లెర్నింగ్ సమ్మిట్ నిర్వహించారు.
- ★ఏఐ వినియోగం, విస్తరణ లక్ష్యంగా సదస్సులో చర్చించారు.



హైదరాబాద్‌కు అనేక విద్యాసంస్థలు, నల్సార్, ట్రిపుల్ ఐటీ తీసుకువచ్చానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గతంలో కేవలం మంజీరా నుంచే తాగునీరు వచ్చేదని పేర్కొన్నారు. కేవలం 9 నెలల్లోనే కృష్ణా నది నుంచి తాగునీరు తీసుకొచ్చామని తెలిపారు. అప్పట్లో ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో హైదరాబాద్ పేరు ఉండేదని వివరించారు. హైదరాబాద్‌కు మిగతా 2లో

## రాజకీయ ఒత్తిళ్లతోనే
# బోట్లు వదిలిపెట్టారు: కాకాణి

కూటమి ప్రభుత్వం మత్స్యకారులపై అమానుషంగా వ్యవహరిస్తుందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు.
రాష్ట్ర మత్స్యకారులు నిర్బంధించిన తమిళనాడు బోట్లను రాజకీయ లబ్ధి కోసం వదిలిపెట్టేశారన్నారు నెల్లూరులో ఆయన ప్రెస్‌మీట్ నిర్వహించారు.
ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న స్వార్థపూరిత రాజకీయాలను ఎండగట్టారు.
తమిళనాడు నుంచి బోట్లు వచ్చి రాష్ట్ర మత్స్య సంపదని అక్రమంగా దోచుకుంటున్నాయని దీంతో రాష్ట్ర మత్స్యకారులు ప్రాణాలకు తెగించి నాలుగు బోట్లు పట్టుకున్నారన్నారు.



కూటమి ప్రభుత్వం మత్స్యకారులపై అమానుషంగా వ్యవహరిస్తుందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర మత్స్యకారులు నిర్బంధించిన తమిళనాడు బోట్లను రాజకీయ లబ్ధి కోసం వదిలిపెట్టేశారన్నారు ఆరోజు( ఆదివారం) నెల్లూరులో ఆయన ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం మిగతా 2లో

## నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన ఏపీ మంత్రి కందుల దుర్గేశ్



- ❄ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలంగా నిలిచిపోయిన ప్రతిష్ఠాత్మక నంది అవార్డులను త్వరలోనే పునఃప్రారంభిస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటకం, సాంస్కృతిక శాఖల మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టం చేశారు.
- ❄విశాఖపట్నంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక ప్రకటన చేశారు.
- ❄చలనచిత్ర, టీవీ, నాటక రంగాలకు చెందిన కళాకారులకు గౌరవం, గుర్తింపు అందించడంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలంగా నిలిచిపోయిన ప్రతిష్ఠాత్మక నంది అవార్డులను త్వరలోనే పునఃప్రారంభిస్తామని మిగతా 2లో

## "చంద్రబాబు తప్పులను
# టీవీ5 ఛానల్ కప్పిపుచ్చుతుంది.

**బీఆర్ నాయుడు భక్తుల మనోభావాలను దెబ్బతీశారు'**

- ●భగవద్గీతపై బీఆర్ నాయుడు అహంకారంతో మాట్లాడారని.. భక్తుల మనోభావాలను దెబ్బతీశారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు.
- ●తిరుపతి ప్రతిష్టని చంద్రబాబు మంట కలిపారని.. బీఅర్ నాయుడు అసభ్య వీడియోలు బయటకు వచ్చిన తర్వాత కూడా ఆయనను ఎందుకు టీటీడీ ఛైర్మన్‌గా కొనసాగిస్తున్నారంటూ వరుదు కళ్యాణి ప్రశ్నించారు.



భగవద్గీతపై బీఆర్ నాయుడు అహంకారంతో మాట్లాడారని.. భక్తుల మనోభావాలను దెబ్బతీశారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. మిగతా 2లో

## శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన
# వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలి

**రాష్ట్ర వ్యాప్తంగా దొమ్మేడి జయంత్యోత్సవం**

- ●రాజమండ్రిలో రాష్ట్ర స్థాయి జయంతి
- ●ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- ●సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు
- ●కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని, ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.



కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని, ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. మిగతా 2లో

## రూపాయి పతనం.. సామాన్యుడిపై ధరల భారం




- ⌘రోజు రోజుకు దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతోందని, రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 100కు చేరువవుతుండటం ఆందోళనకరమని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శించారు.
- ⌘పారిశ్రామిక ఇంధన ధరల పెరుగుదల కేవలం గణాంకాలు మాత్రమే కాదని, అవి రాబోయే భారీ ద్రవ్యోల్బణానికి స్పష్టమైన సంకేతాలని హెచ్చరిస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

రోజు రోజుకు దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతోందని, రూపాయి విలువ మిగతా 2లో

# 48గంటల్లో హోర్ముజ్‌ను తెరవాలి.. లేదంటే నాశనమే

- ●ఇరాన్ తీరుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- ●రాబోయే 48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవకపోతే ఇరాన్‌లోని అతిపెద్ద విద్యుత్ కేంద్రాలతో పాటు పలు కీలక ప్లాంట్లను బాంబులతో నేలమట్టం చేస్తామని ఆయన హెచ్చరించారు



ఇరాన్ తీరుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాబోయే 48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవకపోతే మిగతా 2లో

# శత్రువుల కళ్లు బైర్లుకమ్మే దెబ్బ కొట్టాం: సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేని

- ●డీగో గార్సియా దీవిపై మేం దాడి చేయలేదు.. మా క్షిపణి పరిధి 2 వేల కిలోమీటర్లే
- ●పశ్చిమాసియా లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేని శత్రువులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.



పశ్చిమాసియా లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేని శత్రువులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ కొత్త సంవత్సరం 'నౌరోజ్' వేడుకల సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. మిగతా 2లో

## ఇలాంటి వ్యక్తిని సంఘ బహిష్కరణ చేయాలి



- ❖ఉత్తరాంధ్రను ఉత్తుత్తి ఆంధ్రగా మార్చారు
- ❖ఉత్తరాంధ్ర అభివృద్ధికి రెండు కళ్లు
- ❖వ్యవస్థలను భ్రష్టుపట్టించే సైకో మనస్తత్వం

సమాజం పట్ల, కన్నతల్లి, తోబుట్టువు పట్ల కనీస కనికరం, గౌరవం లేని వ్యక్తి నాయకుడిగా ఎలా రాణిస్తారని వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఓటమి తర్వాత కూడా జగన్ తన దుర్మార్గపు ఆలోచనలను మానుకోలేదని, సొంత కుటుంబ సభ్యులపైనే విషప్రచారం మిగతా 2లో

## అధికార పీఠంపై 25 ఏళ్లు... ప్రధాని మోదీకి
# సెల్యూట్ చేస్తున్నా

- ●ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత రాజకీయ చరిత్రలో ఒక కొత్త రికార్డు సృష్టించారు.
- ●దేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన నిలిచారు.
- ●25 ఏళ్లుగా ఆయన అధికార పీఠంపై ఉన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన ఆయన, ఆ తర్వాత 2014 నుంచి భారతదేశ ప్రధానిగా అధికారంలో కొనసాగుతున్నారు.
- ●దీనిపై ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తనదైన శైలిలో స్పందించారు.
- ●ఈ చారిత్రక ఘనత సాధించిన ప్రధాని మోదీకి సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు.
- ●భారతదేశ చరిత్రలోనే సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా మీరు సరికొత్త జాతీయ రికార్డును నెలకొల్పిన ఈ చారిత్రక సందర్భంలో మీకు నా హృదయపూర్వక అభినందనలు.




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత రాజకీయ చరిత్రలో ఒక కొత్త రికార్డు సృష్టించారు. దేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన నిలిచారు. 25 ఏళ్లుగా ఆయన అధికార పీఠంపై ఉన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన ఆయన, ఆ తర్వాత 2014 నుంచి భారతదేశ ప్రధానిగా అధికారంలో కొనసాగుతున్నారు. మిగతా 2లో

## ఇలాంటి వాళ్లు టీటీడీ ఛైర్మన్‌గా ఉండకూడదు: సీపీఐ నారాయణ



- ▶▶టీటీడీ ఛైర్మన్ వ్యవహారంపై సీపీఐ నారాయణ హాట్ కామెంట్స్ చేశారు. పవిత్ర ఆలయాన్ని చంద్రబాబు శుద్ధి చేస్తాడని ఆశించామని.. ఛైర్మన్‌ను రాజీనామా చేయమని బాబు ఎందుకు చెప్పడం లేదంటూ నారాయణ ప్రశ్నించారు.
- ▶▶ఇలాంటి వాళ్లు టీటీడీ ఛైర్మన్‌గా ఉండకూడదంటూ మండిపడ్డారు.

విజయవాడ: టీటీడీ ఛైర్మన్ వ్యవహారంపై సీపీఐ నారాయణ హాట్ కామెంట్స్ చేశారు. పవిత్ర ఆలయాన్ని మిగతా 2లో

## 48గంటల్లో హోర్ముజ్‌ను తెరవాలి.. లేదంటే నాశనమే

ఇరాన్‌లోని అతిపెద్ద విద్యుత్ కేంద్రాలతో పాటు పలు కీలక ప్లాంట్లను బాంబులతో నేలమట్టం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ఇరాన్‌కు అల్టిమేటం జారీ చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ సేనలు ఈ కీలక సముద్ర మార్గాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. హోర్ముజ్ జలసంధి ద్వారా ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు ఐదో వంతు వ్యాపారం జరుగుతుంది. ఇరాన్ బెదిరింపుల కారణంగా ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోవడంతో అంతర్జాతీయంగా చమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దే బాధ్యత ఆ మార్గాన్ని ఉపయోగించుకునే ఇతర దేశాలదేనని, అమెరికా కేవలం రక్షకుడిగా ఉండబోదని ట్రంప్ స్పష్టం చేశారు. అయితే ఇరాన్ గనుక మొండిగా వ్యవహరిస్తే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు కొరతను తగ్గించేందుకు ట్రంప్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత శుక్రవారం నాటికి నౌకల్లో లోడ్ చేసిన ఇరాన్ చమురుపై ఆంక్షలను తాత్కాలికంగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. దీనివల్ల సుమారు 140 మిలియన్ బారెళ్ల చమురు గ్లోబల్ మార్కెట్లోకి అందుబాటులోకి వస్తుందని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ వెల్లడించారు. ఇది ఇంధన సరఫరాపై ఉన్న ఒత్తిడిని కొంతమేర తగ్గిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న ఈ పోరు ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. ఇరాన్ దళాలు తొలిసారిగా సుదూర లక్ష్యాలను ఛేదించే లాంగ్ రేంజ్ క్షిపణులను ప్రయోగించినట్లు ఇజ్రాయెల్ అధికారులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల యుద్ధం కేవలం మధ్యప్రాచ్యానికే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించే ప్రమాదం ఉందని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

### శత్రువుల కళ్లు బైర్లుకమ్మే దెబ్బ కొట్టాం: సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేని

ఈ సందేశాన్ని ఇరాన్ అధికారిక మీడియా ప్రసారం చేసింది. ఇందులో ఆయన మాట్లాడుతూ.. ఇరాన్ శత్రువులు పూర్తిగా ఓడిపోయారని ఆయన ప్రకటించారు. ఇరాన్ అగ్రశ్రేణి నాయకులను హతమార్చడం వల్ల దేశాన్ని లొంగదీసుకోవచ్చని శత్రువులు భావించారని, కానీ అది వారి ఘోర తప్పిదమని పేర్కొన్నారు. ఇరాన్ నాయకత్వాన్ని కూలదోయొచ్చని శత్రువులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని, ఇప్పుడు ఆ విషయం వారికి కూడా అర్థమైందని వ్యాఖ్యానించారు. శత్రువుల కళ్లు బైర్లుకమ్మేలా మేము దెబ్బ కొట్టామని ప్రకటించారు. ఇరాన్ ప్రజల మధ్య ఉన్న అచంచలమైన ఐకమత్యమే దేశాన్ని కాపాడిందని, ఏ శక్తీ తమను విడదీయలేదని మొజ్తబా ఖమేని కొనియాడారు. అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, హిందూ మహాసముద్రంలోని అమెరికా-బ్రిటన్ సంయుక్త సైనిక స్థావరం డీగో గార్సియాపై క్షిపణి దాడికి ప్రయత్నించామన్న ఆరోపణలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని ఓ ఇరాన్ సీనియర్ అధికారి అల్ జజీరాకు స్పష్టం చేశారు. తమ క్షిపణుల పరిధి 2 వేల కిలోమీటర్లేనని ఉద్ఘాటించారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఇరాన్ సుమారు 4,000 కిలోమీటర్ల దూరంలోని డీగో గార్సియా లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. వాటిలో ఒకటి సాంకేతిక లోపంతో గాల్లోనే విఫలమవ్వగా, మరొకదాన్ని అమెరికా యుద్ధనౌక అడ్డుకున్నట్లు సమాచారం. ఈ దాడి వార్తలు నిజమైతే, ఇరాన్ క్షిపణి సామర్థ్యం అంచనాలను మించి పెరిగినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్‌పై సైనిక చర్యకు అమెరికా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌లోకి భూతల దళాలను పంపేందుకు పెంటగాన్ సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, "నేను ఎక్కడికీ దళాలను పంపడం లేదు, ఒకవేళ పంపితే మీకు చెప్పను" అని తనదైన శైలిలో మాట్లాడారు. ఈ క్రమంలో, అమెరికా మధ్యప్రాచ్యానికి భారీగా సైనిక బలగాలను తరలిస్తోంది. కాలిఫోర్నియా నుంచి సుమారు 2,200 మంది మెరైన్లతో కూడిన మూడు యుద్ధనౌకలు ఇప్పటికే బయలుదేరాయి.

## నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన ఏపీ మంత్రి కందుల దుర్గేశ్

రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటకం, సాంస్కృతిక శాఖల మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టం చేశారు. విశాఖపట్నంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక ప్రకటన చేశారు. చలనచిత్ర, టీవీ, నాటక రంగాలకు చెందిన కళాకారులకు గౌరవం, గుర్తింపు అందించడంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. విశాఖపట్నంలో సినిమా నిర్మాణానికి అనువైన లొకేషన్లు ఎన్నో ఉన్నాయని, వాటిని ప్రోత్సహించి నిర్మాణ సంస్థలను ఇక్కడికి ఆకర్షించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేశ్ వివరించారు. కూటమి ప్రభుత్వం కళాకారుల అభివృద్ధికి, సినిమా రంగం బలోపేతానికి కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. నంది అవార్డుల ప్రదానోత్సవానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గద్దర్ ఫిల్మ్ అవార్డుల కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ... కళాకారులను ప్రోత్సహించడంలో పొరుగు రాష్ట్రమైన ఏపీ కొంత వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో తాజాగా మంత్రి కందుల దుర్గేశ్ నంది అవార్డులపై ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. నంది నాటకోత్సవాలను కూడా తెలుగు సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ తాజా ప్రకటనతో తెలుగు సినీ, నాటక రంగాల్లోని కళాకారుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. అవార్డుల ఎంపిక ప్రక్రియ, జ్యూరీ కూర్పు, దరఖాస్తుల ఆహ్వానం వంటి పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా వెలువడతాయని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి.

## రూపాయి పతనం.. సామాన్యుడిపై ధరల భారం

డాలర్‌తో పోలిస్తే 100కు చేరువవుతుండటం ఆందోళనకరమని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శించారు. పారిశ్రామిక ఇంధన ధరల పెరుగుదల కేవలం గణాంకాలు మాత్రమే కాదని, అవి రాబోయే భారీ ద్రవ్యోల్బణానికి స్పష్టమైన సంకేతాలని హెచ్చరిస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రభుత్వం దీనిని "సాధారణం" అని కొట్టి పారేయవచ్చు కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అత్యంత భయానకంగా ఉందని రాహుల్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రూపాయి పతనం వల్ల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరిగి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక పరిణామాలు ప్రతి సామాన్య కుటుంబం జేబుపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయని రాహుల్ గాంధీ విశ్లేషించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతాయని, విదేశీ పెట్టుబడులు దేశం నుండి వేగంగా వెనక్కి వెళ్లిపోవడం వల్ల స్టాక్ మార్కెట్‌పై తీవ్ర ఒత్తిడి పెరుగుతుందని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా, ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడానికి ప్రభుత్వం సిద్ధమవుతోందని, ఇది కేవలం సమయం కోసమే వేచి చూస్తున్న వ్యవహారమని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వానికి దేశ ఆర్థిక వ్యవస్థపై ఎటువంటి స్పష్టమైన వ్యూహం గానీ, దిశానిర్దేశం గానీ లేదని, కేవలం మాటలతో కాలం గడుపుతున్నారని రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. "ప్రభుత్వం ఏం చెబుతోందనేది ప్రశ్న కాదు.. మీ కంచంలో ఏం మిగిలిందనేదే అసలైన ప్రశ్న" అంటూ రాహుల్ తన ట్వీట్ ద్వారా నిలదీశారు..

## ఇలాంటి వ్యక్తిని సంఘ బహిష్కరణ చేయాలి

చేయిస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కుటుంబ బాధ్యత, సామాజిక స్పృహ లేని ఇలాంటి వ్యక్తిని రాజకీయంగా ఓడించడం అనేది చిన్న మాట.. ఆయన్ను సమాజం నుంచే బహిష్కరించాలి" అని కలిశెట్టి అప్పలనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ తీరు రాష్ట్ర పరువును జాతీయ స్థాయిలో మంటగలుపుతోందన్నారు. కన్నతల్లి విజయమ్మను కోర్టుల పాలు చేస్తూ, తన పేటీఎం బ్యాచ్‌తో ఆమెపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టించడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. సొంత కుటుంబంలోని మహిళలకే రక్షణ ఇవ్వలేని వ్యక్తి, రాష్ట్రంలోని ఆడబిడ్డలకు ఏం భరోసా ఇస్తారని ప్రశ్నించారు. ఇది వారి ఇంటి వ్యవహారం కాదని, రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ మనోభావాలకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. ఒక రాష్ట్ర ఆడబిడ్డగా ఎవరికి అన్యాయం జరిగినా అండగా నిలవాల్సిన బాధ్యత టీడీపీపై ఉందని, జగన్ కుటుంబ సభ్యులకు కూడా తమ నైతిక మద్దతు ఉంటుందని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, 'ఉత్తుత్తి ఆంధ్ర'గా మార్చేశారని అప్పలనాయుడు ఆరోపించారు. అక్కడి వనరులను దోచుకున్నారు తప్ప, యువతకు ఉపాధి కల్పించాలనే ఆలోచన చేయలేదని విమర్శించారు. కానీ, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువనేత లోకేశ్, బీజేపీ నాయకత్వం రాష్ట్రానికి నాలుగు స్తంభాలుగా నిలబడి ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లోనే ఉత్తరాంధ్ర అభివృద్ధిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధి అంటే మాటలు కాదని, చేతల్లో చూపిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తుంటే.. జగన్ ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో ఉత్తరాంధ్ర దశ మారుతోందని కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మార్చేలా దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌కు ముఖ్యమంత్రి సోమవారం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.

### ఇలాంటి వాళ్లు టీటీడీ ఛైర్మన్‌గా ఉండకూడదు: సీపీఐ నారాయణ

చంద్రబాబు శుద్ధి చేస్తాడని ఆశించామని.. ఛైర్మన్‌ను రాజీనామా చేయమని బాబు ఎందుకు చెప్పడం లేదంటూ నారాయణ ప్రశ్నించారు. ఇలాంటి వాళ్లు టీటీడీ ఛైర్మన్‌గా ఉండకూడదంటూ మండిపడ్డారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై నారాయణ స్పందిస్తూ.. "యుద్ధం ప్రపంచ మానవాళి మీద పడిందన్నారు. అమెరికాలోని కార్పోరేట్ కంపెనీల కోసం యుద్ధం జరుగుతున్నారు. ఆయిల్ కంపెనీను కార్పోరేట్లకు అప్పగించడానికే ఈ యుద్ధం.. వెనెజులను అమెరికా స్వాధీనం చేసుకోవడంతో రూ. 50వేల కోట్లు భారం మనపై పడింది. ఇరాక్‌లో అణుబాంబుల పేర్లతో ఆయిల్ కోసం దాడులు చేస్తున్నారు. కోటి మంది భారతీయులు గల్ఫ్ దేశాల్లో చిక్కున్నారు. ఐక్యరాజ్య సమితిలో ఐక్యత లేకుండా పోయింది. యుద్ధం కారణంగా టూరిజం దెబ్బతింది. డాలర్ 100 రూపాయల దగ్గరకు చేరింది. ఆయిల్ రేట్లు భారీగా పెరుగుతున్నాయి. ఆయిల్ రేట్లు పెరిగితే అన్ని రేట్లు పెరుగుతాయి. యుద్ధం వల్ల దేశం ప్రత్యక్షంగా అతలాకుతలం అవుతుంది. మోదీ ట్రంప్‌కి సలహా ఇచ్చి యుద్ధం ఆపమని చెప్పాలి" అని నారాయణ సూచించారు

# హైదరాబాద్ నిర్మాణంలో మా పాత్ర కీలకం

బిల్ క్లింటన్‌ను తీసుకొచ్చానని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఐఎస్‌బీలో సౌత్ ఏసియా లెర్నింగ్ సమ్మిట్ నిర్వహించారు. ఏఐ వినియోగం, విస్తరణ లక్ష్యంగా సదస్సులో చర్చించారు. ఈ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. 1990 తర్వాత మన దగ్గర ఇంటర్నెట్ ప్రారంభమైందని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. దేశంలో 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాయని చెప్పుకొచ్చారు. అప్పటికీ వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా ఏపీ ఉందని గుర్తుచేశారు. 1995 నుంచి నాలెడ్జ్ ఎకానమీగా ఏపీ ఉందని వెల్లడించారు. ఐటీ కంపెనీలు తెచ్చేందుకు అనేకమందితో చర్చించానని అన్నారు. భారత్‌లో కంపెనీలు పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరానని తెలిపారు. హైదరాబాద్‌లో ఐటీ ఆఫీస్ పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరానని అన్నారు. మ్యాథ్స్, ఇంగ్లిష్‌లో భారతీయులకు మంచి పట్టు ఉందని చెప్పానని వెల్లడించారు. హైదరాబాద్‌కు ఐఎస్‌బీ తీసుకురావడానికి ఎంతో కృషి చేశానని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు కోసం 5 వేల ఎకరాలు సేకరించామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అభివృద్ధి ఒక్కటే ఎన్నికల్లో గెలిపించదని, కానీ సమాజ మార్పునకు సాంకేతికతే మూలమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వేదికగా సౌత్‌ఏషియా లెర్నింగ్ సమ్మిట్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ాఀ× వినియోగం, డేటా భద్రత, భవిష్యత్తు సాంకేతికతలపై చంద్రబాబు ప్రసంగం చేశారు. ముప్పై ఏళ్ల క్రితమే ఐటీ రంగంపై దృష్టి సారించామని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, స్పేస్ టెక్నాలజీ దిశగా అడుగులు వేస్తోందని చంద్రబాబు తెలిపారు. డ్రోన్లు, ఎయిర్ అంబులెన్స్‌ల విస్తరణ వేగంగా జరుగుతోందని, ప్రస్తుత యుద్ధాల్లో డ్రోన్ టెక్నాలజీ పాత్రను ప్రపంచం గమనిస్తోందని చెప్పారు. డేటా సెంటర్లు, పాలసీల రూపకల్పన ద్వారా ఏపీని అగ్రస్థానంలో నిలుపుతామని చంద్రబాబు పేర్కొన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చడంలో తాము చాలా కష్టపడ్డామని గుర్తిచేసిన సీఎం చంద్రబాబు ఐఎస్‌బీని హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేశామన్నారు. శంషాబాద్ విమానాశ్రయం కోసమూ 5 వేల ఎకరాల భూసేకరణ చేశామని గుర్తు చేశారు. నల్సార్, ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలను సైతం తామే ఏర్పాటు చేశామన్నారు. కేవలం 9 నెలల్లోనే కృష్ణా నది నీటిని హైదరాబాద్‌కు తీసుకువచ్చి తాగునీటి సమస్యను పరిష్కరించిన తీరును చంద్రబాబు వివరించారు. హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన అరుదైన సందర్భాలున్నాయని చంద్రబాబు గుర్తు చేశారు. ఢిల్లీ వెళ్లి బిల్ గేట్స్‌ను కలిసి భారతీయులకు గణితం, ఇంగ్లీష్‌పై ఉన్న పట్టును వివరించానని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లో కార్యాలయం పెట్టేలా ఒప్పించానని చంద్రబాబు తెలిపారు. అప్పట్లో అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ ఆహ్వానం లేకుండానే హైదరాబాద్ వచ్చారని, ఆయన సూచనతోనే టోనీ బ్లెయిర్ సైతం నగరాన్ని సందర్శించారని చంద్రబాబు గుర్తు చేశారు. మాజీ ప్రధాని వాజ్‌పేయీ చేతుల మీదుగా హైటెక్ సిటీ ప్రారంభోత్సవం జరిగిందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ సంక్షోభం నుంచి మిగులు విద్యుత్ సాధించే వరకు ఏపీ పయనించిందని, ప్రస్తుతం సోలార్, విండ్, గ్రీన్ ఎనర్జీ రంగాలను ప్రోత్సహిస్తున్నట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీ వినియోగంలో దక్షిణాదిలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉందని ఆయన పేర్కొన్నారు. 2014-19 మధ్య ఎన్నో సంస్కరణలు తెచ్చామని, ఇప్పుడు మళ్లీ అభివృద్ధి, సంక్షేమాలను సమతూకంలో ముందుకు తీసుకెళ్తున్నామని చంద్రబాబు తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుమల క్షేత్ర పవిత్రతను కాపాడటం, భక్తుల మనోభావాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమలలో శనివారం ఆయన టీటీడీ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, భక్తుల విశ్వాసాన్ని మరింతగా చూరగొనేలా, పారదర్శకమైన, అత్యున్నత ప్రమాణాలతో కూడిన సేవలు అందించాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. సామాన్య భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. టెక్నాలజీ సహాయంతో భక్తుల రద్దీని సమర్థవంతంగా నియంత్రించి, వారికి సులభంగా, త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించాలని ఆదేశించారు. ఇది భక్తులపై మానసిక ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, దర్శన ప్రక్రియలో పారదర్శకతను పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. ప్రసాదాల తయారీలో వినియోగించే నెయ్యి, ఇతర ముడి సరుకుల నాణ్యతను పరీక్షించేందుకు ఏర్పాటు చేసిన అత్యాధునిక ల్యాబ్‌ను పటిష్టంగా నిర్వహించాలని, కల్తీకి ఏమాత్రం ఆస్కారం ఇవ్వరాదని స్పష్టం చేశారు. తాను స్వయంగా కొందరు భక్తులను కలిసినప్పుడు వారు ప్రసాదం నాణ్యతపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని, ఆ నమ్మకాన్ని నిరంతరం కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తుచేశారు. "పేదల సేవయే భగవంతుని సేవ" అనే స్ఫూర్తితో టీటీడీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. టీటీడీ ఆధ్వర్యంలోని స్విమ్స్, బర్డ్, శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ వంటి వైద్య సంస్థల ద్వారా అందిస్తున్న సేవలపై ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. అరుదైన వ్యాధులతో బాధపడే పేద రోగుల చికిత్స కోసం ప్రాణదానం ట్రస్ట్ ద్వారా నెలకు అదనంగా రూ.1 కోటి నిధులను సమకూరుస్తున్నట్లు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. దివంగత ఎన్టీఆర్ హయాంలో ప్రారంభమైన అన్నదానం కార్యక్రమాన్ని టీటీడీ పరిధిలోని 57 ఆలయాల్లో విజయవంతంగా నిర్వహిస్తున్నారని, త్వరలోనే మరో 4 ఆలయాల్లో ప్రారంభిస్తామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర ప్రధాన దేవాలయాల్లో కూడా అమలు చేసేలా చూడాలని సీఎం సూచించారు. తిరుమల కొండపై శ్రీవారి సేవకుల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. అన్నదానం, క్యూలైన్ల నిర్వహణ వంటి కీలక విభాగాల్లో వారి సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సీఎం సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, టీటీడీ ఉన్నతాధికారులు, తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పీఠంపై 25 ఏళ్లు... ప్రధాని మోదీకి సెల్యూట్ చేస్తున్నా

దీనిపై ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తనదైన శైలిలో స్పందించారు. ఈ చారిత్రక ఘనత సాధించిన ప్రధాని మోదీకి సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. భారతదేశ చరిత్రలోనే సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా మీరు సరికొత్త జాతీయ రికార్డును నెలకొల్పిన ఈ చారిత్రక సందర్భంలో మీకు నా హృదయపూర్వక అభినందనలు. ఏకంగా 8,931 రోజులు అధికారంలో కొనసాగడం అనేది ఒక అద్భుతమైన, అసాధారణమైన మైలురాయి. దశాబ్దాలుగా ప్రజాసేవ, దేశ నిర్మాణం పట్ల మీకున్న అచంచలమైన నిబద్ధతకు, అంకితభావానికి ఈ ఘనత అద్దం పడుతోంది. మీ అవిశ్రాంత నాయకత్వం, స్పష్టమైన దార్శనికత, భారతదేశ ప్రగతిపై మీకున్న ఏకాగ్రత దేశవ్యాప్తంగా లక్షలాది మందిలో స్ఫూర్తిని నింపుతూనే ఉన్నాయి. అయ్యా, ఈ చారిత్రాత్మక విజయం సాధించినందుకు మీకు మరోసారి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మరో కీలక హామీని ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలకు ముందు లోకేశ్ చేపట్టిన పాదయాత్రలో ఈ మేరకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ హామీని అమలు చేస్తామని లోకేశ్ అప్పట్లో ప్రకటించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. దీని ప్రకారం, ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ శాఖలు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నాయి. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి, శెట్టిబలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్త. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి, 19వ శతాబ్దం తొలినాళ్లలోనే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో పాటుపడ్డారు. విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారు. ఆయన సేవలను గౌరవిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు వెళ్లానన్నారు. ఆ ముందురోజే ఆదిలాబాద్ జిల్లా ఆర్లీ(బీ)కి గ్రామానికి చెందిన తుడుం గణపతి తన పంట కష్టాలను చెప్పుకుంటూ మీడియాముందు కన్నీటి పర్యంతమయ్యాడని గుర్తుచేశారు. నాలుగు రోజులుగా మార్కెట్ యార్డులో ఉంటున్నా తన సోయాబీన్ పంటను కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడన్నారుకాంగ్రెస్ సర్కారు ఇట్లాగే పంటను కొనకుండా వేధిస్తే, తనకు మరణం తప్ప మరోమార్గం లేదని రోదించాడని తెలిపారు. ఆ తర్వాత కూడా గణపతికి రుణమాఫీ కాక, రైతుభరోసా రాక, అప్పుల బాధ తీవ్రమై మూడు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. గణపతిది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యేనని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో రైతుబంధు పాలనపోయి.. రాబందుల పాలన వచ్చిందని విమర్శించారు.రు గ్యారంటీల పేర్లు చెప్పి అడ్డగోలుగా ఓట్లు వేయించుకొని రాష్ట్రంలోని అన్నివర్గాలను మోసం చేసిన ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెడుతున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. తెలంగాణ భవన్‌లో పార్టీకి చెందిన న్యాయ నిపుణుల బృందం, లీగల్ సెల్‌తో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తొలిరోజే ముఖ్యమంత్రి ఆరు గ్యారంటీల అమలు ఫైలుపై సంతకం చేశారని.. అభయహస్తం చట్టానికి మార్గాన్ని సుగమం చేస్తూ తొలి ఫైల్‌పై సంతకం చేశారని.. తర్వాత సంతకం పెడుతూ ఫొటోలకు ఫోజులు ఇచ్చారని.. అల్టిమేట్‌గా సంతకం పెట్టారని ఆరోపించారు. వారం రోజుల తర్వాత అప్పటి రాష్ట్ర గవర్నర్‌తో అసెంబ్లీ ఉభయ సభల సమావేశంలో ఫైల్‌పై సంతకం అయిందని చెప్పించారని అన్నారు. కానీ, 800 రోజులైనా 6 గ్యారంటీల అమలకు అతీగతి లేకుండాపోయిందన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వచ్చే శుక్రవారం ఉభయ సభల్లోనూ ఈ బిల్లు ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. స్పీకర్ కార్యాలయాన్ని, మండలిలో చైర్మన్ కార్యాలయంలో కలిసి ఈ బిల్లును అనుమతించాలని కోరుతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ బిల్లును సభలో అనుమతించాలన్నారు. గతంలో ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రభుత్వం ఆమోదించి ప్రజల పట్ల చిత్తశుద్ధిని చాటుకుందని తెలిపారు.

## శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలి

శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలని నిర్ణయించడంపై సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి... శెట్టి బలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్తని కొనియాడారు. విద్య ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారన్నారు. కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో వయోజన విద్యకు కృషి చేసిన మేధావి అని కొనియాడారు. ఆయన చేసిన సేవలను భవిష్యత్తరాలకు తెలియజేయాలన్న లక్ష్యంతో దొమ్మేటి జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఎన్నికల ముందు నిర్వహించిన పాదయాత్రలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని అప్పట్లో మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నారన్నారు. సోమవారం రాజమండ్రిలో దొమ్మేటి వెంటకరెడ్డి రాష్ట్రస్థాయి జయంతిని నిర్వహించనున్నట్లు తెలిపారు. మాట తప్పని నాయకుడంటూ మంత్రి లోకేశ్ పై మంత్రి సవిత ప్రశంసలు కురిపించారు. శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించడంపై ఆ ప్రకటనలో సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ సంక్షోభం వల్ల తలెత్తే పరిణామాలను ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉంటూనే, శాంతి స్థాపన కోసం దౌత్య ప్రయత్నాలను ముమ్మరం చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచం ఒక క్లిష్టమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, యుద్ధ వాతావరణం వల్ల అంతర్జాతీయ శాంతికి విఘాతం కలుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. "యుద్ధం దేనికీ పరిష్కారం కాదు.. చర్చలు, దౌత్యంతోనే సమస్యలను పరిష్కరించుకోవాలి" అని ప్రధాని మోదీ గతంలో చెప్పిన మాటలను రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు అన్ని దేశాలు దౌత్యపరమైన చొరవ చూపాలని కోరారు. యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన (జతీబనవ ాఆశ్రీ) మరియు ఎరువుల (ఫీవతీఅశ్రీఱఓవతీం) ధరలు పెరిగే ప్రమాదం ఉందని, ఈ సంక్షోభం భారత్‌పై పడకుండా ప్రధాని మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని, ఉద్రిక్తతలను తగ్గించేందుకు అవసరమైన అన్ని రకాల దౌత్య ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని రక్షణ మంత్రి పునరుద్ఘాటించారు. ఆధునిక యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలను, సైబర్ స్పేస్‌ను దెబ్బతీస్తున్నాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# "చంద్రబాబు తప్పులను టీవీ5 ఛానల్ కప్పిపుచ్చుతుంది.

తిరుపతి ప్రతిష్టని చంద్రబాబు మంట కలిపారని.. బీఆర్ నాయుడు అసభ్య వీడియోలు బయటకు వచ్చిన తర్వాత కూడా ఆయనను ఎందుకు టీటీడీ ఛైర్మన్‌గా కొనసాగిస్తున్నారంటూ వరుదు కళ్యాణి ప్రశ్నించారు. "చంద్రబాబు తప్పులను టీవీ5 ఛానల్ కప్పిపుచ్చుతుంది. అందుకే బీఆర్ నాయుడును టీటీడీ ఛైర్మన్‌గా తొలగించలేదు. ఒక చేతగాని వ్యక్తిని టీటీడీ ఛైర్మన్‌గా చంద్రబాబు నియమించారు. బీఆర్ నాయుడు వైఫల్యం వల్లే క్యూలైన్‌లో భక్తులు చనిపోయారు. భగవంతుడు అంటే భక్తి లేని వ్యక్తి బీఆర్ నాయుడు. ప్రసాదంలో నాణ్యత లేదని కూటమినేతలే చెప్తుతున్నారు" అంటూ వరుదు కళ్యాణి దుయ్యబట్టారు. "మహిళలను మోసం చేసే దుర్మార్గుడిని ఎందుకు టీటీడీ ఛైర్మన్‌గా నియమించారు. టీటీడీ ఫుడ్ సేఫ్టీ విభాగం వైఎస్ జగన్ హయాంలో ఏర్పాటు చేశారు.. హిందూ ద్రోహి చంద్రబాబు. విజయవాడ నడిబొడ్డున 40 దేవాలయాలను కూల్చారు" అంటూ కళ్యాణి మండిపడ్డారు.ం నారా చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటనలో బీఆర్ నాయుడును వెంటబెట్టుకొని తిరిగి భక్తుల మనోభావాలకు దెబ్బతీశారు. బీఆర్ నాయుడిపై మహిళల పట్ల అసభ్య ప్రవర్తన ఆరోపణలు ఉన్నప్పటికీ ఆయన్ను టీటీడీ ఛైర్మన్‌గా నియామించారు. అశ్లీల వీడియోలు బయటకు వచ్చినా కూడా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. ప్రభుత్వం అండదండల వల్లే బీఆర్ నాయుడు అహంకారంగా వ్యవహరిస్తున్నారు. ఆయన ఛైర్మన్‌గా ఉండటంతో టీటీడీ నిధుల వినియోగంలో అవకతవకలు జరిగే అవకాశం ఉంది. నెయ్యి టెండర్ ధరలను పెంచడం ద్వారా దేవస్థానం నష్టం జరిగిందని విమర్శ కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయలేక పాలనా వైఫల్యాల నుంచి తప్పించుకునేందుకు టీవీ5 సంస్థ ద్వారా అసత్యాలు ప్రచారం చేసుకుంటున్నారు తిరుమలలో భక్తులకు సరైన సౌకర్యాలు లేవు, దర్శన వ్యవస్థలో లోపాలు తొక్కిసలాట ఘటనలు, భద్రతా లోపాలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం ప్రముఖులకు త్వరిత దర్శనం, సాధారణ భక్తులకు ఇబ్బందులు అన్యాయం చంద్రబాబు కుటుంబ కార్యక్రమాల్లో బీఆర్ నాయుడి పాల్గొనడం తప్పుడు సందేశం వెంటనే బీఆర్ నాయుడిని టీటీడీ ఛైర్మన్ పదవి నుంచి తొలగించాలని వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు. మండిపడ్డారు. బీఆర్ఎస్ కృషి ఫలితమే పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ అని, దానిని ఆదివారం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నారని అన్నారు. కానీ, ప్రజల మనోఫలకాల మీద తమ పేరు ఎప్పటికీ ఉంటుందన్నారు. సిద్దిపేట జిల్లాలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి ముందే జిల్లాకు మంజూరై, రద్దు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1,070 కోట్ల నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# రాజకీయ ఒత్తిళ్లతోనే బోట్లు వదిలిపెట్టారు: కాకాణి

చేస్తున్న స్వార్థపూరిత రాజకీయాలను ఎండగట్టారు. తమిళనాడు నుంచి బోట్లు వచ్చి రాష్ట్ర మత్స్య సంపదని అక్రమంగా దోచుకుంటున్నాయని దీంతో రాష్ట్ర మత్స్యకారులు ప్రాణాలకు తెగించి నాలుగు బోట్లు పట్టుకున్నారన్నారు. అంత కష్టపడి వాటిని పట్టుకుంటే మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో వాటిని వదిలిపెట్టారని తెలిపారు. బీదా మస్తాన్ రావ్, కావలి సీఐ కలిసి ఈ ఆపరేషన్ అమలు చేశారు. మత్స్యకార గ్రామ పెద్దకాపు తాతయ్య వీడియోలో చాలా స్పష్టంగా క్లియర్ వీరి పాత్ర కనబడుతుందన్నారు. తమిళనాడు రాజకీయ ఒత్తిళ్లతోనే చంద్రబాబు, లోకేష్ ఈ దారుణానికి ఒడిగట్టారన్నారు. పోలీసులను ఉపయోగించి పక్క ప్లాన్ అమలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన దారుణంతో మత్స్యకారులు ఆవేశంతో రగిలిపోతున్నారని ఈ ఘటనపై గళం విప్పుతున్న మత్స్యకారులను బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయాంలో మత్స్యకారుల భవిష్యత్తు కోసం ప్రత్యేక హార్బర్ నిర్మాణాలు చేపట్టారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో వాటిని సైతం ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని మాజీ మంత్రి ఆరోపించారు. పోలీస్ మార్క్ రాజకీయాలు నెల్లూరు జిల్లాలో రాజ్యమేలుతున్నాయని మంత్రి లోకేష్ పర్యటనకు మత్స్యకారుడు అయిన సర్పంచ్ కు ఆహ్వానం లేదని దుయ్యబట్టారు. శిలాఫలకంలో మత్స్యకార సామాజిక వర్గాలను చెందిన సర్పంచ్ పేరు వేయడానికి ప్రభుత్వానికి నామోషీగా ఉందన్నారు. తమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మత్స్యకారులకు అండగా ఉండాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ఏదేమైనా అపహరించుకపోయిన బోట్లను యధాస్థానంలో పెట్టే వరకూ వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని మాజీ మంత్రి కాకాణి స్పష్టం చేశారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికి వ్యతిరేకంగా ఇవాళ(మార్చి 20, శుక్రవారం) వైఎస్సార్‌సీపీ చలో జువ్వలదిన్నె కార్యక్రమాన్ని చేపట్టింది. చలో జువ్వలదిన్నెకు పిలుపునిచ్చిన వైఎస్సార్‌సీపీ.. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రైవేట్‌పరం కాకుండా నిరసనలు చేపట్టనుంది. కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరగనుంది. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొననున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు 70 ఎకరాల స్థలాన్ని సేకరించి అభివృద్ధి చేశారని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. 29.5 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థ అయిన సాగర్ డిఫెన్స్ సంస్థకు అప్పజెప్పడం మంచి పద్ధతి కాదన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు తాము, తమ పార్టీ వ్యతిరేకం కాదన్నారు. వారికి స్థలాన్ని వేరేచోట ఇచ్చి స్థానిక ప్రజలకు ఉపాధి కల్పిస్తే మంచిదన్నారు. కానీ హార్బర్ కోసం సేకరించిన స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడాన్ని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.

## తెలంగాణ లిక్కర్ వ్యాపారంపై సరికొత్త టక్కర్.. లోకల్ వ్యాపారుల అభ్యంతరం!



తెలంగాణలో మద్యం షాపుల టెండర్ల వ్యవహారం.. రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టింది. “మా రాష్ట్రం.. మా వ్యాపారం.. మధ్యలో మీకేంటి సంబంధం..?” అని ఏపీ వ్యాపారులను ప్రశ్నిస్తున్నారు తెలంగాణ మద్యం వ్యాపారులు. తెలంగాణ మద్యం షాపులను తెలంగాణ వారికే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ మేరకు ఇప్పటికే ప్రభుత్వానికి వినతిపత్రం అందించారు. తెలంగాణలో మద్యం షాపుల టెండర్ల వ్యవహారం.. రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టింది. “మా రాష్ట్రం.. మా వ్యాపారం.. మధ్యలో మీకేంటి సంబంధం..?” అని ఏపీ వ్యాపారులను ప్రశ్నిస్తున్నారు తెలంగాణ మద్యం వ్యాపారులు. తెలంగాణ మద్యం షాపులను తెలంగాణ వారికే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆ మేరకు ఇప్పటికే ప్రభుత్వానికి వినతిపత్రం అందించారు. మరోవైపు మద్యం టెండర్ల గడువు పెంపును కూడా తీవ్రంగా తప్పుబడుతున్నారు. లిక్కర్ వ్యాపారంపై సరికొత్త టక్కర్ మొదలయింది. తెలంగాణలోని మద్యం షాపులకు ఏపీకి చెందిన వ్యక్తులు దరఖాస్తు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామంటున్నారు స్థానిక వ్యాపారులు. ఏపీకి చెందిన రాజకీయ నేతల బినామీలు ఇక్కడ దరఖాస్తు చేస్తున్నారని అలాంటి వ్యవహారాన్ని ప్రభుత్వం అడ్డుకోవాలంటున్నారు. తెలంగాణలోని మద్యం షాపులను తెలంగాణ వారికే కేటాయించాలని బార్ రెస్టారెంట్ యూనియన్ డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు నాంపల్లి ఆబ్కారీ భవన్‌లోని ఎక్సైజ్‌శాఖ కమిషనర్‌ను కలిసి సమస్యను వివరించారు. తెలంగాణలోని 2 వేల 620 మద్యం దుకాణాల లైసెన్స్ కోసం ప్రభుత్వం ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించింది. లక్కీ డిప్‌లో దక్కే లైసెన్సు 2027 వరకు పనిచేస్తుంది. ముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం దరఖాస్తు గడువు అక్టోబర్ 18తో ముగియాల్సి ఉంది. అయితే చివరి రోజున ‘బీసీ-బంద్’ కారణంగా చాలామంది వ్యాపారులు దరఖాస్తులు చేయలేకపోయారన్న ప్రభుత్వం.. దరఖాస్తు గడువును ఈ నెల 23 వరకూ పొడిగించింది. అయితే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆంధ్రా వ్యాపారులకు అనుకూలంగా ఉందని ఆరోపిస్తున్నారు ఇక్కడి వ్యాపారులు. గడువు పొడిగించటంతో ఏపీ వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి వందల సంఖ్యలో టెండర్లు వేస్తున్నట్టు తాము గుర్తించామని తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఆరోపిస్తున్నారు. మరోవైపు డ్రాలో లైసెన్స్ దక్కితే దాన్ని భారీ ధరకు అమ్ముకోవచ్చనే ఉద్దేశంతో కూడా చాలామంది ఏపీ వ్యాపారులు దరఖాస్తు చేశారని చెబుతున్నారు. అయితే మద్యం షాపులకు అనుకున్న స్థాయిలో అప్లికేషన్లు రాకపోవడం వల్లే ప్రభుత్వం దరఖాస్తు గడువు పొడిగించిందన్న వాదన వినిపిస్తోంది. మద్యం దుకాణం లైసెన్స్ దరఖాస్తు ఫీజును ప్రభుత్వం 2 లక్షల రూపాయల నుంచి రూ. 3 లక్షలకు పెంచింది. ఈ నాన్-రిఫండబుల్ ఫీజు పెంపు.. వ్యాపారులపై అదనపు భారాన్ని మోపిందని, అందువల్లే ఈసారి లక్షలోపే దరఖాస్తులు వచ్చాయని చెబుతున్నారు. మరోవైపు జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీలోని మద్యం షాపు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచేవి. దీంతో అక్కడి వ్యాపారుల నుండి తెలంగాణ మద్యం షాపుల టెండర్లలో పాల్గొనేవారు. అందుకే 2023లో తెలంగాణలో మద్యం దరఖాస్తుల సంఖ్య రికార్డు స్థాయిలో 1.32 లక్షలకు చేరింది. అయితే గతేడాది అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీలో భాగంగా అప్లికేషన్లు స్వీకరించి లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించింది. దీంతో అక్కడి వ్యాపారుల నుంచి వచ్చే దరఖాస్తుల తగ్గాయన్న వాదన కూడా వినిపిస్తోంది.

## ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం.. గాల్లో 166 మంది ప్రయాణికులు.. ఏం జరిగిందంటే..




ఈ ఘటనపై ఎయిర్‌పోర్టు అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు పరిస్థితి అదుపులోనే ఉందని తెలిపారు. సాధారణ కార్యకలాపాలను కొనసాగించినట్లు ఇండిగో బోర్డు పేర్కొంది. ఇటీవల అక్టోబర్ 14 న ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. కోల్ కతాకు బయల్దేరిన విమానం అగర్తలా ఎయిర్ పోర్టులో ల్యాండింగ్ అయింది. టేకాఫ్ అయిన 20 నిమిషాలకే విమానాన్ని పక్షి ఢీ కొట్టడంతో ల్యాండింగ్ చేశారు.ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. కోల్‌కతా నుంచి శ్రీనగర్ వెళ్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. ఇండిగో విమానం 6-6961.. 166 మంది ప్రయాణికులతో వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. విమానంలో ఇంధన సమస్య తలెత్తడంతో, పైలట్లు అత్యవసరంగా వారణాసిలోని లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాన్ని ల్యాండ్ చేశారు. విమానంలో ఇంధనం లీక్ అయినట్లు గుర్తించడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. విమానంలో ఉన్న 166 మంది ప్రయాణికులను సురక్షితంగా దించారు. ఈ ఘటనపై ఎయిర్‌పోర్టు అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు పరిస్థితి అదుపులోనే ఉందని తెలిపారు. సాధారణ కార్యకలాపాలను కొనసాగించినట్లు ఇండిగో బోర్డు పేర్కొంది. ఇటీవల అక్టోబర్ 14 న ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. కోల్ కతాకు బయల్దేరిన విమానం అగర్తలా ఎయిర్ పోర్టులో ల్యాండింగ్ అయింది. టేకాఫ్ అయిన 20 నిమిషాలకే విమానాన్ని పక్షి ఢీ కొట్టడంతో ల్యాండింగ్ చేశారు.

## అక్టోబర్ 23న బ్యాంకులు బంద్ ఉంటాయా..? కారణం ఏంటి?




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు సెలవుల జాబితాను ముందుగానే విడుదల చేస్తుంది. ఏయే రోజుల్లో.. ఏ రాష్ట్రాలు లేదా నగరాల్లో బ్యాంకులు మూసి ఉంటాయో సూచిస్తుంది. ఆర్‌బిఐ అక్టోబర్ 23న కొన్ని రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు ప్రకటించింది.. దేశవ్యాప్తంగా పండుగ సీజన్ జోరుగా సాగుతోంది. అక్టోబర్ 22న గోవర్ధన పూజ పండుగ. ఈ పండుగల కారణంగా ఈ నెలలో వివిధ నగరాల్లో బ్యాంకులు చాలా రోజులు మూసి ఉన్నాయి. రాబోయే రోజుల్లో కూడా కొన్ని తేదీలలో బ్యాంకులు మూసి ఉంటాయి. రేపు భాయ్ దూజ్ రోజున బ్యాంకులు మూసి ఉంటాయో లేదో తెలుసుకుందాం. అక్టోబర్ 23న దేశవ్యాప్తంగా భాయ్ దూజ్ జరుపుకుంటారు. అందుకే మీరు రేపు బ్యాంకును సందర్శించాలని ప్లాన్ చేస్తుంటే మీ నగరంలో బ్యాంకు తెరిచి ఉంటుందో లేదో తనిఖీ చేయండి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు సెలవుల జాబితాను ముందుగానే విడుదల చేస్తుంది. ఏయే రోజుల్లో.. ఏ రాష్ట్రాలు లేదా నగరాల్లో బ్యాంకులు మూసి ఉంటాయో సూచిస్తుంది. ఆర్‌బిఐ అక్టోబర్ 23న కొన్ని రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు ప్రకటించింది. ఈ రాష్ట్రాల్లో గుజరాత్, సిక్కిం, మణిపూర్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మరియు హిమాచల్ ప్రదేశ్ ఉన్నాయి. ఈ రాష్ట్రాలు మినహా, దేశవ్యాప్తంగా రేపు బ్యాంకులు తెరిచి ఉంటాయి.

**ఢిల్లీ, ముంబైలలో బ్యాంకులు తెరిచి ఉంటాయా?**

దేశ రాజధాని ఢిల్లీ గురించి చెప్పాలంటే, అక్టోబర్ 23న భాయ్ దూజ్ కు ఎలాంటి సెలవు లేదు. ఇలాగే ముంబైలో కూడా బ్యాంకులు యధావిధిగా తెరిచి ఉంటాయి. మీరు మీ బ్యాంకింగ్ కార్యకలాపాలను యథావిధిగా కొనసాగించవచ్చు.

**భాయ్ దూజ్ నాడు ఏ నగరాల్లో బ్యాంకులు మూసి ఉంటాయి?**

అహ్మదాబాద్, గాంగ్‌టక్, ఇంఫాల్, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, సిమ్లా %-% ఈ నగరాల్లో భాయ్ దూజ్ / భాయ్ బిజ్ / చిత్రగుప్త జయంతి / లక్ష్మీ పూజ (దీపావళి) / భత్రి ద్వితీయ / నింగోల్ చకౌబా కారణంగా అక్టోబర్ 23న బ్యాంకులు మూసి ఉంటాయి.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు అవసరం






### వెల్దుర్తి ఎస్ఐ నరేష్
### ఎస్సై నరేష్ చేతులు మీదుగా
### చలివేంద్రం ప్రారంభం




**వెల్దుర్తి, మార్చి 22, (సీమకిరణం న్యూస్ ) :** ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు అవసరమని వెల్దుర్తి ఎస్ఐ నరేష్ అన్నారు. ఆదివారం వెల్దుర్తి పట్టణంలోని బింగిదొడ్డి,ఎల్ నగరం గోవర్ధనగిరి ఆటో స్టాండ్ లో బింగ్ దొడ్డి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కల్లె శివన్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఆదివారం ఎస్సై నరేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వేసవి కాలం నందు ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు చల్లని నీటిని అందించినటువంటి బింగ్ దొడ్డి కల్లెశివన్నను అభినందించారు. అనంతరం కళ్ళే శివన్న కుమారుడు కార్తికేయ చేతుల తో గ్లాసులలో నీటిని పట్టి ప్రజలకి అందజేశారు. మొదటి గ్లాస్ నీటిని ఎస్ఐ నరేష్ కు అందించారు. ఆ తర్వాత ప్రజలు నీటిని తాగి దాహార్తిని తీర్చుకున్నారు. మట్టి నీటి కుండలలో నీటిని నింపి మినరల్ వాటర్ ప్రజలకు మరియు ఆటో స్టాండ్ నందు ఉన్నటువంటి డ్రైవర్లకు దాహం తీర్చేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు బింగు దొడ్డి గ్రామానికి చెందిన మహేంద్ర రెడ్డి, రాంగోపాల్, బాలు, ఆర్ రాజశేఖర్, లక్ష్మణ కుమార్, కే మదిలేటి, వెల్దుర్తికి చెందిన 108 డ్రైవర్ ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న బుక్కాపురం గ్రామానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక



### 28 న జరగబోయే కార్యక్రమాన్ని
### జయప్రదం చేయండి : ఎమ్మార్పీఎస్
### 28న జరగబోయే కార్యక్రమం కరపత్రాల విడుదల
### బుక్కపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత
### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ


**వెల్దుర్తి, మార్చి 22, (సీమకిరణం న్యూస్) :** వెల్దుర్తి మండలంలోని బుక్కపురం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్న సందర్భంగా వెల్దుర్తి స్థానిక కార్యాలయం నందు కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మాజీ మండలాధ్యక్షుడు నాయకంటి గిడ్డయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా జిల్లా ఇన్చార్జి దుమ్ము వెంకటేశ్వర్లు (చిన్న) మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సేవలు మరువలేనివని వారు గుర్తు చేశారు. అదేవిధంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ వెల్దుర్తి మండలానికి వస్తున్న సందర్భంగా మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల జాతీయ నాయకత్వం, రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వం, మండల నాయకత్వం, గ్రామస్థాయిలో ప్రతి గ్రామం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొనీ ఆయనకు ప్రతి గ్రామాల నుండి వేలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాసపోగు బజారు మాదిగ, గిడ్డయ్య మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు దేవదానం మాదిగ,జె.బజారు మాదిగ, మోష మాదిగ, సూరిబాబు మాదిగ, రాంబాబు మాదిగ, వెంకట్రాముడు మాదిగ,శివన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## 1 రూపాయికే ఫ్లైట్ టికెట్.. ఇండిగో స్పెషల్ ఆఫర్..! అప్పటి వరకు దేశంలో ఎక్కడికైనా వెళ్లొచ్చు!



విమాన ప్రయాణం సాధారణంగా ఖరీదైనది. కానీ, ఇండిగో ప్రయాణికుల కోసం ఒక గొప్ప ఆఫర్ ప్రకటించింది. ఈ ఆఫర్ నవంబర్ 30 వరకు దేశీయ విమానాలలో అందుబాటులో ఉంటుందని ఇండిగో తన అధికారిక వెబ్‌సైట్‌లోని డీల్స్ అండ్ ఆఫర్స్ విభాగంలో తెలిపింది. ఇండిగో అధికారిక వెబ్‌సైట్ ద్వారా నేరుగా టిక్కెట్లు బుక్ చేసుకునే వారికి మాత్రమే ఇది వర్తిస్తుందని పేర్కొనబడింది. విమాన ప్రయాణం సాధారణంగా ఖరీదైనది. చిన్న పిల్లలు కూడా పూర్తి టికెట్ కొనాలి. చిన్న పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు ఇది భారంగా మారవచ్చు. ఒక సంవత్సరం కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు కూడా టికెట్ కొనాలి. తల్లి ఒడిలో ఆడుకుంటున్న నెల రోజుల శిశువుకు కూడా టికెట్ కొనాల్సి రావడం అదనపు భారం. ఈ నేపథ్యంలో, దేశీయ దిగ్గజ విమానయాన సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ (ఇండిగో) బంపర్ ఆఫర్‌తో ముందుకు వచ్చింది. చిన్న పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు కేవలం రూ.1కే విమాన టిక్కెట్లను అందిస్తున్నారు. ‘%×అఋఖ్ ఖీశ్రీఎ ఫ్ =ం%.1’ అనే ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. దీని గురించి పూర్తి సమాచారం ఇక్కడ ఉంది 0-24 నెలల వయస్సు గల శిశువులకు కేవలం ఒక రూపాయికే విమాన టిక్కెట్లను అందిస్తున్నట్లు ఇండిగో తెలిపింది. ఇండిగో అధికారిక వెబ్‌సైట్ ద్వారా నేరుగా టిక్కెట్లు బుక్ చేసుకునే వారికి మాత్రమే ఇది వర్తిస్తుందని పేర్కొనబడింది. రూ.1కి టిక్కెట్లు కొనుగోలు చేసిన తల్లిదండ్రులు చెక్-ఇన్ సమయంలో పిల్లల వయస్సును నిర్ధారించే చెల్లుబాటు అయ్యే పత్రాలను చూపించాలి. జనన ధృవీకరణ పత్రం, తల్లి ఆసుపత్రి డిశ్చార్జ్ కార్డ్, టీకా సర్టిఫికేట్, పాస్‌పోర్ట్ మొదలైన వాటిని చూపించాల్సి ఉంటుంది. సరైన వయస్సు రుజువు పత్రాలు లేకపోతే, టికెట్ పూర్తి ధర చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఆఫర్ నవంబర్ 30 వరకు దేశీయ విమానాలలో అందుబాటులో ఉంటుందని ఇండిగో తన అధికారిక వెబ్‌సైట్‌లోని డీల్స్ అండ్ ఆఫర్స్ విభాగంలో తెలిపింది. పసిపిల్లలతో ప్రయాణించడం ఒక పెద్ద సవాలు. వారు లేకుండా ప్రయాణించడం అసాధ్యం. కాబట్టి, మేము మీకు అన్ని రకాల సహాయాన్ని అందిస్తున్నాము. 3 రోజుల నుండి 2 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు ప్రయాణ సమయంలో శిశు కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణించవచ్చు. చెక్-ఇన్ సమయంలో వారి వయస్సు రుజువును చూపించాలి అని ఇండిగో ఎయిర్‌లైన్స్ తెలిపింది. ఎయిర్‌బస్ 320 విమానంలో గరిష్టంగా 12 మంది శిశువులను ప్రయాణించడానికి అనుమతించినట్లు ఇండిగో తెలిపింది. అదేవిధంగా, విమానంలో గరిష్టంగా 6 మంది శిశువులను అనుమతిస్తామని తెలిపింది. అలాగే, ఒక విమానంలో ఒక శిశువుతో పాటు ఒక్కరూ మాత్రమే ఉండాలని పేర్కొంది. పూర్తి వివరాల కోసం, ఇండిగో అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించబడింది.

## పీఎఫ్ నుంచి ఎన్నిసార్లు డబ్బులు తీసుకోవచ్చు? చాలా మందికి తెలియని విషయం ఇదే!




మీరు లేదా మీ కుటుంబంలో ఎవరైనా వివాహం చేసుకుంటుంటే (కొడుకు, కుమార్తె, సోదరుడు, సోదరి), మీరు పీఎఫ్ నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. మీ ఖాతాలో జమ చేసిన మొత్తంలో 50 శాతం వరకు మీరు ఉపసంహరించుకోవచ్చు. మీరు.. ఈ రోజు గురించి మాత్రమే ఆలోచించడం సరిపోదు. భవిష్యత్తు గురించి ఆలోచించడం కూడా అవసరం. సంపాదించడం మాత్రమే సరిపోదు. డబ్బు ఆదా చేయడం కూడా సరిపోదు. ఉద్యోగుల జీతంలో కొంత భాగం ప్రావిడెంట్ ఫండ్‌లో జమ చేయబడుతుంది. పదవీ విరమణ తర్వాత, వారు ఆ డబ్బును ఉపసంహరించుకోవచ్చు. అయితే, పదవీ విరమణకు ముందే, చందాదారులు తమ %జూఖీ% ఖాతా నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు. కానీ ఆ డబ్బును ఎన్నిసార్లు ఉపసంహరించుకోవచ్చు? మీరు ఏ కారణాల వల్ల ప్రావిడెంట్ ఫండ్ నుండి డబ్బును ఉపసంహరించుకోవచ్చు? పూర్తి వివరాలు తెలుసుకుందాం. మీరు పని చేస్తున్నప్పుడు కూడా డబ్బును ఉపసంహరించుకోవచ్చు. నిర్దిష్ట పరిమితి లేదు. అంటే, మీరు ప్రావిడెంట్ ఫండ్ నుండి ఎన్నిసార్లు డబ్బును ఉపసంహరించుకోవచ్చనే దానిపై గరిష్ట పరిమితి లేదు. అయితే మీరు పీఎఫ్ ఖాతా నుండి మొత్తం మొత్తాన్ని ఎప్పటికీ ఉపసంహరించుకోలేరు. మళ్ళీ ఎవరైనా 5 సంవత్సరాల ఉద్యోగాన్ని పూర్తి చేయడానికి ముందు పీఎఫ్ నుండి పెద్ద మొత్తాన్ని ఉపసంహరించుకుంటే అప్పుడు టీడీఎస్ కట్ అవుతుంది.

**మీరు ఏ కారణాల వల్ల పీఎఫ్ నుండి డబ్బు తీసుకోవచ్చు?**

వైద్య అత్యవసర పరిస్థితి: మీరు లేదా మీ కుటుంబంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే మీరు ఆరు నెలల జీతం లేదా మీ పీఎఫ్ సహకారాన్ని (ఏది తక్కువైతే అది) ఉపసంహరించుకోవచ్చు. దీని కోసం వేచి ఉండే కాలం లేదు. ఇల్లు కట్టుకోవడానికి లేదా కొనడానికి.

## టీవీఎస్ నుంచి కొత్త అడ్వెంచర్ బైక్! తక్కువ ధరలో సూపర్ ఫీచర్స్!



ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ టీవీఎస్ తమ తొలి అడ్వెంచర్ బైక్‌ను మార్కెట్లో విడుదల చేసింది. రాయల్ ఎన్‌ఫీల్డ్, కెటీయం బైక్స్ కు పోటీగా ఈ బైక్ ను లాంచ్ చేసినట్టు తెలుస్తోంది. ఈ అడ్వెంచర్ బైక్ పెద్ద ఇంజిన్ తో పాటు గతుకుల్లో దూసుకెళ్లేవిధంగా అడ్వాన్స్‌డ్ సస్పెన్షన్ ఫీచర్లతో వస్తుంది. ఈ బైక్ గురించిన మరిన్ని వివరాల్లోకి వెళ్తే.. టీవీఎస్ అపాచీ ఆర్‌టీఎక్స్ 300 (%ుూా ూజుఋఎష్ట్రవ ూశ% 300) పేరుతో లాంచ్ అయిన ఈ బైక్.. టీవీఎస్ నుంచి వస్తున్న తొలి అడ్వెంచర్ మోటార్ సైకిల్. ఇది %ఖువీ% 250 అడ్వెంచర్, %వఓఒఱ% అడ్వెంచర్, రాయల్ ఎన్‌ఫీల్డ్ %ఎఱఎుశ్రీఖుఋఱ% వంటి బైక్‌లకు పోటీగా నిలువనుంది. ఇప్పటికే అపాచీ సిరీస్ కు మార్కెట్లో మంచి పేరు ఉంది. ఇప్పుడు అడ్వెంచర్ మార్కెట్లోకి అడుగుపెట్టనుండడంతో ఈ బైక్ కు మంచి క్రేజ్ లభించే అవకాశం ఉంది. ఈ బైక్ లేటెస్ట్ ఫీచర్లు, శక్తివంతమైన ఇంజిన్ తోపాటు డిజైన్ కూడా ఇంట్రెస్టింగ్ గా ఉంది. అడ్వెంచర్ ప్రేమికులకు ఈ బైక్ బాగా నచ్చుతుందని కంపెనీ అభిప్రాయపడుతోంది.

### స్పెసిఫికేషన్లుజి

ఇక ఈ బైక్ ఫీచర్ల విషయానికొస్తే.. ఇందులో 299 సీసీ లిక్విడ్-ఆయిల్ కూల్డ్ సింగిల్ సిలిండర్ 4 ఇంజిన్ ఉంది. ఇది 35.5 హెచ్‌పీ పవర్, 28.5 ఎంఎన్ టార్క్‌ను జనరేట్ చేస్తుంది. ఇందులో 6-స్పీడ్ గేర్ బాక్స్‌తో పని చేస్తుంది. బై-డైరెక్షనల్ క్విక్‌షిఫ్టర్, స్లిప్పర్ క్లచ్ వంటి ఫీచర్స్ తో వస్తోంది. ఇందులో మోనోట్యూబ్ రియర్ సస్పెన్షన్ ఉంటుంది. అడ్వెంచర్ రైడ్స్ కు వీలుగా హై గ్రౌండ్ క్లియరెన్స్ కలిగి ఉంటుంది. ఫ్రంట్ 19 ఇంచ్ ట్యూబ్ లెస్ టైర్స్, బ్యాక్ 17 ఇంచ్ ట్యూబ్ లెస్ టైర్స్ ఉంటాయి.

### ధరలు..

ఇకపోతే ఈ బైక్ వెయిట్ 180 కేజీలు ఉంటుంది. సీట్ హైట్ 835 ఎంఎం, గ్రౌండ్ క్లియరెన్స్ 200 ఎంఎం ఉంటాయి. బ్రేకింగ్ సిస్టమ్, ట్రాక్షన్ కంట్రోల్ వంటి ఫీచర్స్ ఉంటాయి. వీటితోపాటు మ్యాప్ మిర్రరింగ్, కంట్రోల్, కాల్-ఎస్సెమ్మెస్ అలర్ట్స్ వంటి కనెక్టివిటీ ఫీచర్స్ ఉంటాయి. టూర్, ర్యాలీ, అర్బన్, రైన్ వంటి నాలుగు రైడ్ మోడ్‌లు ఉంటాయి. ఫ్యూయల్ ట్యాంక్ కెపాసిటీ 12.5 లీటర్లు ఉంటుంది. మైలేజ్ లీటర్ కు సుమారు 30 కిలోమీటర్లు ఇస్తుంది. ధరలు సుమారు రూ.2 లక్షల నుంచి ప్రారంభమవుతాయి.

## పోస్టల్ వినియోగదారులకు గుడ్‌న్యూస్.. ఇక ఆ సేవలు 24 x 7 అందుబాటులో..





సాధారణంగా పోస్ట్ ఆఫీసులు సాయంత్రం కాగానే మూసివేస్తారు. అందుకే టైమింగ్ అప్పటి వరకు మాత్రమే. అప్పుడు ఎలాంటి సేవలు అందుబాటులో ఉండవు. ఏదైనా అత్యవసరం పంపాల్సి వస్తే మరుసటి రోజు వరకు ఆగాల్సిందే. ఇలాంటి సమస్యకు చెక్ పెడుతూ.. హైదరాబాద్.. ఇండియన్ పోస్టల్ సర్వీస్ తన వినియోగదారుల కోసం రకరకాల సదుపాయలను అందుబాటులోకి తీసుకువస్తోంది. ఒకప్పుడు కేవలం ఉత్తరాలకే పరిమితం అయిన పోస్టాఫీసులు.. ఇప్పుడు రకరకాల సేవలను అందబాటులోకి తీసుకువచ్చాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా అడుగులు వేస్తోంది కేంద్రం. ఇప్పుడు మరో సర్వీసును అందుబాటులోకి తీసుకువచ్చింది. పోస్టాఫీసు సర్వీసులను ఎక్కువగా వినియోగించే వారికి అది ఎంతగానే ఉపయోగపడనుంది. పోస్ట్ ఆఫీసు ద్వారా అత్యవసరంగా ఏదైనా పంపాల్సిన వారికి ఎంతో ఉపశమనం కలుగనుంది.

## ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్.. ఇక బాదుడే బాదుడు.. పెట్రోల్ సెగతో టిక్కెట్ల ధరల పెంపు..



ఫ్లైట్ ఎక్కాలనుకుంటున్నారా? అయితే ఇది మీకోసమే.. ఏప్రిల్ 1 నుంచి విమాన ప్రయాణం మరింత ప్రియం కానుంది. పెరుగుతున్న ఇంధన ధరలు, అంతర్జాతీయ ఉద్రిక్తతల నేపథ్యంలో విమానయాన సంస్థలు భారీగా సర్‌ఛార్జీలు వడ్డించేందుకు సిద్ధమయ్యాయి. ఇంధన ధరల సెగపై కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు ఏమన్నారు..? తెలుసుకుందాం.. సామాన్య విమాన ప్రయాణికులకు ఇదొక చేదువార్త అని చెప్పొచ్చు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల హెచ్చుతగ్గుల ప్రభావం నేరుగా విమాన టిక్కెట్లపై పడే అవకాశం ఉంది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరల పెరుగుదల కారణంగా ఏప్రిల్ 1 నుండి విమానయాన సంస్థలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కోవచ్చని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు అన్నారు. సాధారణంగా ప్రతి నెలా ఒకటో తేదీన ఇంధన ధరలను సవరిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1న జరగబోయే ధరల నిర్ణయం విమానయాన రంగానికి కీలకం కానుంది. పశ్చిమ ఆసియాలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి. ఇది నేరుగా విమాన ఇంధన ధరల పెరుగుదలకు దారితీస్తోంది. విమానయాన సంస్థల నిర్వహణ వ్యయంలో దాదాపు 35 నుండి 45 శాతం వాటా కేవలం ఇంధనానిదే ఉంటుంది. అందుకే ఇంధన ధరలు పెరిగితే ఆ భారం నేరుగా టిక్కెట్ ధరలపై పడుతుంది. ఇప్పటికే ప్రధాన విమానయాన సంస్థలు తమ ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ఫ్యూయల్ సర్‌ఛార్జ్ పేరుతో అదనపు బాదుడును మొదలుపెట్టాయి. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ దేశీయ టిక్కెట్లపై రూ. 399, అంతర్జాతీయ మార్గాల్లో గమ్యస్థానాన్ని బట్టి రూ. 830 నుండి రూ. 16,600 వరకు అదనపు వసూళ్లు చేసే అవకాశం ఉంది. ఇండిగో దూరాన్ని బట్టి ఒక్కో సెక్టార్‌కు రూ. 425 నుండి రూ. 2,300 వరకు సర్‌ఛార్జ్ విధిస్తోంది. అకాసా ఎయిర్ ప్రయాణ సమయాన్ని బట్టి రూ. 199 నుండి రూ. 1,300 వరకు అదనపు ఛార్జీలు వేస్తుంది. పరిస్థితి తీవ్రతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, ప్రయాణికులపై భారం తగ్గించేందుకు ప్రయత్నిస్తోంది. ఇది కేవలం పౌర విమానయాన శాఖకు మాత్రమే పరిమితమైన అంశం కాదని, విదేశీ వ్యవహారాలు, పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖలతో కలిసి సమన్వయంతో పరిష్కారం వెతకాల్సి ఉందని మంత్రి రామ్ మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ముఖ్యంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్న గగనతలాలను వదిలి, విమానాలు సుదీర్ఘ మార్గాల్లో ప్రయాణించాల్సి రావడంతో ఇంధన వినియోగం మరింత పెరుగుతోంది. ఈ సవాళ్లను అధిగమిస్తూనే కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా చూడటమే తమ ప్రాధాన్యతని ఆయన తెలిపారు. ఏప్రిల్ 1 తర్వాత విమాన టిక్కెట్ల ధరలు ఏ మేరకు పెరుగుతాయనేది ఇంధన కంపెనీలు ప్రకటించే ధరలపై ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ప్రయాణికులకు ఎంతవరకు ఊరటనిస్తాయో వేచి చూడాలి.

## యుద్ధం మేఘాల నడుమ భారత్‌కు బిగ్ రిలీఫ్.. వేలాది టన్నుల ఎల్పీజీతో మంగళూరు పోర్టుకు నౌక..!




మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా, ఆసియా దేశాలు తీవ్రమైన గ్యాస్, చమురు కొరతను ఎదుర్కొంటున్నాయి. భారతదేశం కూడా ఎల్పిజి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అయితే, ఒక ఊరట కలిగించే వార్త వెలువడింది: ఎల్పిజి గ్యాస్‌తో 'పైక్సిస్ పయనీర్' అనే షిప్ ఆదివారం (మార్చి 22న) భారతదేశానికి చేరుకుంది. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా, ఆసియా దేశాలు తీవ్రమైన గ్యాస్, చమురు కొరతను ఎదుర్కొంటున్నాయి. భారతదేశం కూడా ఎల్పిజి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అయితే, ఒక ఊరట కలిగించే వార్త వెలువడింది: ఎల్పిజి గ్యాస్‌తో 'పైక్సిస్ పయనీర్' అనే షిప్ ఆదివారం (మార్చి 22న) భారతదేశానికి చేరుకుంది. వచ్చే వారం న్యూ మంగళూరు పోర్టుకు భారీ పరిమాణంలో ఎల్పీజీ రానుంది. మొత్తం సుమారు 72,700 టన్నుల ఎల్పీజీ రానుంది. ఈ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని వార్తలు వస్తున్నాయి. 16,714 టన్నుల ఎల్పిజితో మొదటి ట్యాంకర్ ఆదివారం వచ్చింది. సింగపూర్ జెండా కలిగిన 'పైక్సిస్ పయనీర్' అనే ఈ ట్యాంకర్ స్థూల డెడ్‌వెయిట్ 47,236 టన్నులు. ఈ నౌక ఫిబ్రవరి 14న పోర్ట్ ఆఫ్ నెదర్లాండ్ నుండి బయలుదేరి, ఏజిస్ లాజిస్టిక్స్ లిమిటెడ్ కోసం ఎల్పిజిని అన్‌లోడ్ చేస్తుంది. ఆ తర్వాత అది సోమవారం ఉదయం బయలుదేరుతుంది.

**వీడియో ఇక్కడ చూడండి..**

దీని తరువాత, అపోలో ఓషన్ అనే ట్యాంకర్ కూడా మార్చి 25న పోర్టుకు రానుంది. ఇది 26,687 టన్నుల ఎల్పిజిని తీసుకువస్తుంది. ఈ గ్యాస్‌ను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కోసం అన్‌లోడ్ చేస్తారు. వియత్నాం జెండాను కలిగి ఉన్న ఈ నౌక గుజరాత్‌లోని వడినార్ పోర్టు నుండి వస్తుంది. వాస్తవానికి 26,000 టన్నుల ఎల్పిజితో మార్చి 18న మంగళూరుకు చేరుకోవాల్సి ఉన్న శివాలిక్ అనే మరో ట్యాంకర్, వడినార్ పోర్టులో తన సరుకును అపోలో ఓషన్‌కు అప్పగించింది. అదనంగా, మార్చి 29న, సుమారు 30,000 టన్నుల ఎల్పిజిని తీసుకువచ్చే మరో ట్యాంకర్ అమెరికా నుండి రానుంది. ఈ గ్యాస్ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఉద్దేశించినది. మంగళూరులోని హెచ్‌పిసిఎల్ ఎల్పిజి ప్లాంట్ ఈ గ్యాస్‌ను స్థానిక బాట్లింగ్ ప్లాంట్‌లకు ప్రాసెస్ చేసి, బెంగళూరుతో సహా ఇతర గమ్యస్థానాలకు పైప్‌లైన్ ద్వారా సరఫరా చేస్తుంది. అందువల్ల, రాబోయే రోజుల్లో న్యూ మంగళూరు పోర్టుకు భారీ ఎల్పిజి రవాణా రాకతో గ్యాస్ సరఫరా ఇబ్బందులు ఉండవని భావిస్తున్నారు.

## జీతం తీసుకునేవారికి బ్యాడ్ న్యూస్.. ఏప్రిల్ నుంచి కేంద్రం కొత్త రూల్స్.. తగ్గనున్న టేక్ హోం శాలరీ..



ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుంది. దీంతో కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ నియమావళి వర్తింపచేయనున్నారు. దీంతో పాటు కొత్త లేబర్ కోడ్స్ వల్ల జీతాలు పొందేవారికిపై ప్రభావం చూపనుంది. టేక్ హోం శాలరీ తగ్గి పీఎఫ్ కాంట్రిబ్యూషన్ పెరగనుంది. ఏప్రిల్ 1 రావడానికి మరో తొమ్మిది రోజుల సమయమే మిగిలి ఉంది. ఆ రోజు నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం అమల్లోకి రానుంది. దీంతో దేశ ప్రజలను ప్రభావితం చూసే అనేక కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. వీటి గురించి దేశంలోని ప్రజలందరూ తెలుసుకోవాల్సిన అవసరముంది. జీతాలు పొందేవారితో పాటు ఈపీఎఫ్ ఖాతా ఉన్నవారిని ప్రభావితం చేసే అనేక మార్పులు జరగనున్నాయి. జీతం పొందేవారికి టేక్ హోం శాలరీ తగ్గనుండగా.. పీఎఫ్ కాంట్రిబ్యూషన్ పెరగనుంది. కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్, కొత్త లేబర్ కోడ్స్‌తో అనేక మార్పులు రానున్నాయి. మీరు నెలనెలా జీతం పొందుతుంటే.. మీపై ఎలాంటి ప్రభావం చూపనున్నాయనేది చూద్దాం.

తగ్గనున్న టేక్ హోం శాలరీ

కేంద్ర కొత్త వేతన నిబంధనలు తీసుకొస్తోంది. ఈ నిబంధనల ప్రకారం బేసిక్ శాలరీ అనేది మొత్తం సీటీసీలో కనీసం 50 శాతం తప్పనిసరిగా ఉండాలి. దీని వల్ల బేసిక్ శాలరీ పెరిగితే.. మీ పీఎఫ్ నెలవారీ చందా కూడా పెరుగుతోంది. దీని వల్ల టేక్ హోమ్ శాలరీ తగ్గి పీఎఫ్ కాంట్రిబ్యూషన్ అనేది పెరుగుతోంది. దీని వల్ల దీర్ఘకాలంలో పీఎఫ్ అకౌంట్ ద్వారా మీ సేవింగ్స్ పెరుగుతాయి. రిటైర్మెంట్ సమయానికి మీ అకౌంట్లో నగదు ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల మీకు ఆర్థిక భరోసా అనేది ఉంటుంది.

లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌పై పన్ను మినహాయింపు

ఇక లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌పై పన్ను మినహాయింపు పరిమితిని పెంచుతూ ఊరటనిచ్చింది. మీరు ప్రైవేట్ ఉద్యోగులు అయితే పన్ను మినహాయింపులు పొందవచ్చు. బేసిస్ శాలరీ, అలవెన్సులు, పన్ను కోతలు అన్నీ కొత్త నిబంధనల ఆధారంగా మారిపోతాయి. మీరు దీర్ఘకాలంలో పన్ను ఆదా చేసుకోవడానికి కొత్త రూల్స్ ఉపయోగపడతాయి.

కొత్త పన్ను విధానం

ఇక పన్ను విధానంలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. పాతన పన్ను విధానంలో మీరు ఎంచుకున్నట్లయితే.. ఆటోమేటిక్‌గా కొత్త ట్యాక్స్ రెజిమీలోకి మారతారు. కొత్త పన్ను విధానంలోనే మీ ట్యాక్సులు లెక్కిస్తారు. దీని వల్ల మీకు సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపులు ఉండవు. అయితే పన్ను మినహాయింపు పరిమితిని పెంచడం వల్ల ఉద్యోగులకు ఊరట లభించనుందని చెప్పవచ్చు. ఏప్రిల్ 1 నంచి ఈ రూల్స్ అన్నీ వర్తింపచేయనున్నారు. దీంతో జీతం తీసుకునేవారు, ట్యాక్సులు చెల్లించేవారి విషయంలో మార్పులు జరగనున్నాయని చెప్పవచ్చు. కేంద్రం గత నవంబర్‌లో కొత్త కార్మిక కోడ్స్‌ను తీసుకొచ్చింది. వీటి ఆధారంగా చాలా మర్పులు రాబోతున్నాయి. ఈ మార్పులతో ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అనేవి ఎక్కువగా ఉండనున్నాయని చెప్పవచ్చు.

## గ్యాస్ సిలిండర్‌తో పనిలేదు.. జస్ట్ ఈ ఒక్కటి మీ ఇంట్లో ఉంటే చాలు.. వంటకు డోకాలేనట్టే!











ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం నేపథ్యంలో చాలా దేశాల్లో గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడింది. మన భారత దేశంలో సైతం ఎల్పీజీ కొరత ఏర్పడింది. ఈ క్రమంలో చాలా మంది గ్యాస్‌కు లేకుండా వంటచేసుకునే ఉపరకణాల కోసం వెతుకుతున్నారు. అలాంటి వారికి ఇప్పుడు మేం చెప్పబోయే ఈ ప్రొడక్ట్ మంచి ఎంపిక అవుతుంది. గ్యాస్ లేకుండానే దీనిపై క్షణాల్లో ఫ్రైవంటి ఆహారాలు వండుకోవచ్చు. అదెంటో తెలుసుకుందాం పదండి.

దేశంలో గ్యాస్ సిలిండర్ల కొరత నేపథ్యంలో అందరూ వాటికి ప్రత్యమ్నాయంగా ఇండక్షన్ స్టవ్‌లను కొంటున్నారు. దీంతో మార్కెట్‌లో వాటి స్టాక్ మొత్తం అయిపోయింది. ఎక్కడ చూసినా నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయి. అలాంటి వారికి ఎలక్ట్రిక్ స్మార్ట్ ఎయిర్ ఫ్రైయర్ ఓ మంచి ఎంపిక దీనిలో మీరు గ్యాస్ లేకుండానే వంట చేసుకోవచ్చు. దీనిలో దాదాపు 33 రకాల వంటలను చేసుకోవచ్చు.

**1 / 5**

ఎయిర్‌ఫ్రైయర్‌లో ఏ వంటకాలు చేసుకోవచ్చు: ఈ ఎలక్ట్రిక్ ఎయిర్ ఫ్రైయర్‌లో మీరు 33 రకాల వంటలను చేసుకోవచ్చు. వాటిలో త్వరగా వేయించే వంటలు, నీటిలో ఉడికించే వంటలు, ఆవిరితో వంట, కేకులు, బేకింగ్ వంటలు ఇలా ఇంకా అనేక రకాల వంటలు చేసేందు ఇందులో సపరేట్ మోడ్స్ ఉన్నాయి. ఇలా రోజువారీ వంటల నుండి ప్రత్యేక వంటకాల అన్నింటిని దీనిలో క్షణాల్లో వండుకోవచ్చు.

**2 / 5**

ఈ స్మార్ట్ కుక్కర్‌లో అంబిట్ హీట్ అనే ప్రత్యేక టెక్నాలజీని ఉపయోగించారు. దీనిలో ఉండే సెన్సర్లు వంట సమయంలో ఉష్ణోగ్రతను ఆటోమేటిక్‌గా నియంత్రిస్తాయి. దీని వల్ల కూరగాయలు సరిగ్గా ఉడుకుతాయి. అలాగే రుచి, టెక్స్చర్ కూడా సూపర్‌గా వస్తుంది. మీకు వంట చేయడంలో ఎలాంటి అనుభవం లేకపోయినా పెద్ద ఇబ్బంది ఉండదు.


**3 / 5**


ఈ కుక్కర్ మీకు 6 లీటర్ల కెపాసిటీతో వస్తుంది. దీని ద్వారా మీరు ఒకేసారి ఐదు మందికి సరిపడే భోజనం తయారు చేయవచ్చు. ఇది ముఖ్యంగా చిన్న కుటుంబాలకు, బ్యాచులర్స్‌కు ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే దీనిలో స్లీక్ మ్యాట్ ఫినిష్ డిజైన్ ఉంటుంది. ఇది మీ వంటగదికి మంచి స్టైలిష్ లుక్‌ను ఇస్తుంది.

**4 / 5**

ప్రస్తుతం నెలకొన్ని గ్యాస్ కొరత కారణంగా సిలిండర్ దొరకడం చాలా ఇబ్బందిగా మారింది. ఇలాంటి సందర్భాల్లో ఈ కుక్కర్ మీకు చాలా బాగా సహాయపడుతుంది. ఎందుకంటే దీంతో గ్యాస్ అవసరం లేకుండా విద్యుత్‌లోనే వంట చేయవచ్చు. ఇది ప్రస్తుతం అమెజాన్, ఫ్లిఫ్‌కార్ట్ లేదా బయట షాప్‌లో ఈజీగా దొరకుతుంది.

## పెట్టుబడి తక్కువ, ఆదాయం ఎక్కువ.. ఎప్పటికీ ఫెయిల్ అవ్వని తెరుగులేని బిజినెస్‌లు ఇవే!












చిన్నదో, పెద్దదో ఏదో ఒక బిజినెస్ పెట్టుకోవాలని చాలా మంది అనుకుంటారు. కానీ ఏ బిజినెస్ పెట్టాలి, ఎలాంటి బిజినెస్‌కు మంచి మార్కెట్ ఉందో చాలా మందికి తెలియదు. మనం వ్యాపారంలో విజయం సాధించాలంటే, కేవలం తెలివితేటలు మాత్రమే సరిపోవు, మనం ఏ వ్యాపారాన్ని ఎంచుకుంటున్నాం అనేది కూడా చాలా ముఖ్యం. కాబట్టి ఎలాంటి వ్యాపారాలు చేయడం వల్ల మనం మంచి లాభాలు పొందవచ్చో తెలుసుకుందాం.

మన బిజినెస్‌లో భాగా రాణించాలి అనుకుంటే మొదట మన చిత్ర గురించి తెలుసుకోవడం ముఖ్యం. గత కొన్నేళ్లు మన దేశంలో తిరుగులేని వ్యాపారాల్లో ఆహారం, విద్య, నిత్యావసర వస్తువులు, ఆరోగ్యం అగ్రగామికి నిలుస్తున్నాయి. ఈ రంగాలు మానవ మనుగడకు ఎంతో కీలకం. కాబట్టి మీరు ఇలాంటి వాటిపై పెట్టుబడి పెడితే, మీకు ఖచ్చితంగా లాభం వస్తుంది.

**1 / 5**

ఫుడ్, గ్రోసరీస్: ప్రతి ఒక్కరికి ఆహారం ఒక ప్రాథమిక అవసరం కాబట్టి, ఈ వ్యాపారం ఎప్పటికీ విఫలం కాదు. టిఫిన్ సెంటర్, ఫుడ్ హోమ్ డెలివరీ లేదా ఒక చిన్న హోటల్ వంటివి ఇతర వ్యాపారాల కంటే 5 రెట్లు అధిక లాభాలతో మంచి ఆదాయాన్ని అందిస్తాయి. అలాగే నిత్యావసర వస్తువుల దుఖానాలు ఇవి కూడా మన రోజువారి లైఫ్‌లో ఎంతో ముఖ్యం. అందుకే పెద్ద పెద్ద సూపర్ మార్కెట్లు వచ్చినా కూడా, సామాన్యుడి మొదటి ఎంపిక దగ్గరలోని కిరాణా దుకాణమే అవుతుంది. కాబట్టి ఇవి కూడా మంచి లాభాలను తెచ్చిపెడతాయి.

**2 / 5**

విద్యా, వైద్యం: భారతదేశంలో వేంగంగా ఎదుగుతున్న రంగాల్లో విద్యా, వైద్యం కూడా టాప్‌లో ఉన్నాయి. ట్యూటరింగ్ క్లాస్, కోచింగ్ సెంటర్ లేదా ఆన్‌లైన్ కోచింట్ సెంటర్ ప్రారంభించడం ద్వారా మీరు నిరంతర ఆదాయాన్ని పొందవచ్చు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మీరు కోచింగ్ ఇవ్వడం ద్వారా ఆదాయాన్ని గడించవచ్చు. అలాగే ఆరోగ్యం, మానవుడు సురక్షితంగా జీవించాలంటే వైద్యం ముఖ్యం. ఆసుపత్రుల సమీపంలో లేదా రద్దీగా ఉండే ప్రాంతంలో ఫార్మసీని ప్రారంభించడం ద్వారా స్థిరమైన ఆదాయం లభిస్తుంది. మీరు జెనరిక్ మందులను అమ్మడం ద్వారా లాభం పొందవచ్చు.


**3 / 5**

అద్దె భవనాలు: ప్రస్తతం పెరుగుతన్న వలసల నేపథ్యంలో ప్రధాన నగరాల్లో ఇళ్లు, ఆఫీస్‌లకు డిమాండ్ బాగా పెరుగుతోంది. మీ దగ్గర డబ్బులు ఉంటే ఒక ఖాళీ స్థలం తీసుకోని దానిలో ఒక బిల్డింగ్ నిర్మించి వాటిని రెంట్‌కు ఇవ్వండి. మీరు ఇళ్లను అద్దెకు ఇవ్వడం ద్వారా లేదా ప్రాపర్టీ కన్సల్టెంట్‌గా పనిచేయడం ద్వారా పెద్దగా శ్రమపడకుండా స్థిరమైన ఆదాయాన్ని సంపాదించవచ్చు.

**4 / 5**

ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్: ఆన్‌లైన్ చెల్లింపులు, హోమ్ డెలివరీ వంటి సౌకర్యాలను అందించడం ద్వారా కూడా మీరు ఆదాయాన్ని పొందవచ్చు. ఏవైనా ఈ కామర్స్ ప్లాట్‌మామ్స్‌లోని వస్తువులను హోట్ డెలివరీ చేస్తూ మీరు ఆదాయం గడించవచ్చు. మీరు ఏ వ్యాపారం ప్రారంభించినా, ముందుగా స్థానిక మార్కెట్ అవసరాలను తెలుసుకోండి.

## ఆన్‌లైన్ పేమెంట్స్ చేసేవారికి బిగ్ అలర్ట్.. దేశంలో మారనున్న రూల్స్.. మరికొద్ది రోజులే టైమ్




సైబర్ నేరాలు పెరుగుతున్న క్రమంలో ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఆన్ లైన్ ట్రాన్సాక్షన్లకు టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్‌ను తప్పనిసరి చేశారు. ఇక నుంచి ఆన్ లైన్ లావాదేవీలు చేయాలంటే రెండు రకాల వెరిఫికేషన్లను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ పేమెంట్స్‌కు మరింత భద్రతను కల్పించేందుకు ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల సైబర్ మోసాలు పెరుగుతున్న క్రమంలో వాటికి అడ్డుకట్ట వేసేందుకు ఆర్బీఐ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఈ కొత్త రూల్స్‌తో మీరు మరింత సురక్షితంగా ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఆన్ లైన్ ట్రాన్సాక్షన్లు పూర్తిగా మారనున్నాయి. ప్రతీఒక్కరినీ ప్రభావితం చేయనున్న ఈ రూల్స్ గురించి దేశ ప్రజలందరూ తెలుసుకోవాల్సిందే. ఇంతకు ఆన్ లైన్ లావాదేవీలకు ఏప్రిల్ నుంచి వస్తున్న కొత్త నియమాలు ఏంటి..? అనే వివరాలు చూద్దాం.

**టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్**

ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఆన్ లైన్ చెల్లింపులకు టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ తప్పనిసరి చేస్తూ ఆర్బీఐ నిర్ణయం తీసుకుంది. దీంతో దేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో అతిపెద్ద మార్పు రాబోతుంది. అదేంటంటే.. మీరు ఏదైనా డిజిటల్ లావాదేవీ చేయాలంటే ఏదైనా రెండు రకాల ధృవీకరణ ప్రక్రియలు పూర్తి చేయాలి. ఈ మేరకు బ్యాంకులు, కార్డ్ నెట్‌వర్క్‌లు, ఫిన్‌టెక్ సంస్థలకు ఆర్బీఐ మార్గదర్శకాలు జారీ చేసింది. పాస్ వర్డ్, పాస్ ఫ్రేజ్‌లు లేదా పిన్‌లు, హార్డ్‌వేర్ టోకెన్, కార్డులు లేదా సాఫ్ట్‌వేర్ ఆధారిత వెరిఫికేషన్ టోకెన్లు, ఫింగర్‌ప్రింట్స్, ఫేషియల్ రికగ్నేషన్ వంటి రెండు రకాల వెరిఫికేషన్లు పూర్తి చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశించింది.

**నిబంధనలు ఇవే..**

అన్ని డిజిటల్ చెల్లింపులకు టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ తప్పనిసరి

రెండిటిలో ఒకటి డైనమిక్‌గా ఉండాలి.. మరొకటి ప్రత్యేకంగా రూపొందించాలి

నిబంధనలు పాటించకపోవడం వల్ల మోసం జరిగితే బాధ్యత వహించాలి

రిస్క్ బేస్డ్ లావాదేవీలకు అథెంటికేషన్‌కు ప్రత్యేక తనిఖీలు అవసరం

అక్టోబర్ 1,2026 నుంచి క్రాస్ బార్డర్ లావాదేవీలకు కూడా అథెంటికేషన్ అవసరం

**ఆర్బీఐ కొత్త రూల్స్ ఎందుకు..?**

గత కొన్నేళ్లుగా యూపీఐ రాకతో డిజిటల్ లావాదేవీలు పెరిగాయి. దీని వల్ల సైబర్ మోసాలు, అనధికార లావాదేవీల్లో కూడా పెరుగుదల నమోదైంది. సిమ్ స్వాప్‌లు, ఫిషింగ్, మాల్వేర్ దాడులకు సులభంగా గురయ్యే ఓటీపీలపై ఆధారపడకుండా ఈ కొత్త ఫ్రేమ్ వర్క్ బహుళ అంచెల భద్రతను కల్పిస్తుంది. ఇక ఈ టూ ఫ్యాక్టర్ వెరిఫికేషన్ నియమాలను పాటించకపోవడం వల్ల ఒక లావాదేవీ మోసపూరితమైనదైతే బ్యాంకులు కస్టమర్లకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలి. లావాదేవీలను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించడం, ప్రతి దశలోనూ నిబంధనల పాటింపును నిర్ధారించుకోవడం కోసం ఈ నిబంధనలను ఆర్బీఐ ప్రవేశపెట్టింది. అన్ని ఆర్థిక సంస్థలు ఈ నిబంధనలను పాటించాలని ఆర్బీఐ ఆదేశించింది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com